# ఢిల్లీకి గులాం కొట్టేటోళ్లా.. జనం మధ్యే ఉండేటోళ్లా..



ధర్మపురిలో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల ఈశ్వర్..

- ఎవరు కావాలో నిర్ణయం తీసుకోండి
- ధర్మపురికి టూరిస్టుల లెక్క కాంగ్రెసోళ్లు వస్తున్నరు
- వాళ్లతో అయ్యేది లేదు.. పోయేది లేదు
- ఒకప్పుడు ధర్మపురి ఎట్లుండే.. ఇప్పుడెట్ల అభివృద్ధి చెందిందో చూడండి
- మరొకసారి ఆశీర్వదించండి.. నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుత
- బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి, నవంబర్ 28: 'కాంగ్రెస్ నాయకులు ఢిల్లీకి గులాంగిరీ చేస్తరు. అక్కడోళ్లు ఏం చెబితే.. ఇక్కడ అమలు చేస్తరు. అలా ఢిల్లీకి గులాంకొట్టే నాయకులు కావాలా..? మీ ఇంటి పార్టీ అభ్యర్థిగా జనం బాగు కోసం, అభివృద్ధి, సంక్షేమానికి పాటు పడుతూ, సుస్థిర పాలన అందించే బీఆర్ఎస్ నాయకులు కావాలా..? మీరే ఆలోచించుకోవాలని' ధర్మపురిలో మంత్రి కొప్పు ఈశ్వర్ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం ధర్మపురి పట్టణంలో వీధివీధినా ప్రచారం చేసి, ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. కాంగ్రెస్ వస్తే ఎవుసానికి మూడు గంటల కరెంటు చాలంటున్నదని, అదెట్ల సరిపోద్దో చెప్పాలని డిమాండ్ చేశారు. 24గంటల కరెంటు ఇచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వమే శ్రీరామరక్ష అని వివరించారు. ధర్మపురి క్షేత్రానికి మొక్కులు చెల్లించుకునేందుకు టూరిస్టులు వచ్చినట్లే, ఎన్నికల సమయంలో కాంగ్రెసోళ్లు, బీజేపోళ్లు వస్తున్నరని, అలాంటి టూరిస్టులను నమ్మద్దని, ఆలోచించి ఓటేయాలని సూచించారు. బీఆర్ఎస్ అమలు చేసిన పథకాలతో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ముఖ్యంగా వ్యవసాయ రంగం బాగుపడ్డదన్నారు. రాష్ట్రంలో మూడుకోట్ల టన్నుల వడ్లు పండుతుండగా, ధర్మపురి నియోజకవర్గంలో లక్షా 30వేల ఎకరాలు సాగులోకి వచ్చాయన్నారు. పంటల సిరులు పండుతుండగా తెలంగాణ ధాన్యాగారంగా మారిందన్నారు. పక్క రాష్ట్రాలను సాదే స్థాయికి ఎదిగిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ఉత్తకోతలే ఉండేటియని, బీఆర్ఎస్ పాలనలో వరికోతలు ఉంటున్నాయన్నారు. కాంగ్రెస్ పాలనలో పంటలు సరిగా పండక రుణాలు, కరెంటు బిల్లులు చెల్లించలేని దుస్థితి ఉండేదని, బిల్లు కట్టకపోతే కూడా ఇంటి తలుపులు పీక్కపోయిన చరిత్ర వారిదని మండిపడ్డారు. కానీ తెలంగాణ ప్రభుత్వం రైతుబంధు పథకం ద్వారా రైతుకే డబ్బులు ఇస్తున్నదని చెప్పారు. రైతు రుణమాఫీ చేస్తున్నదనీ, రైతుబీమా కూడా అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ నాడు తెలంగాణను ఆంధ్రాలో కలిపి సర్వనాశనం చేసిందన్నారు. మళ్లీ మనం రాష్ట్రాన్ని సాధించుకోవడానికి 60 ఏండ్లు గోసపడాల్సి వచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ రాష్ట్రాన్ని 55 ఏండ్లు పాలించి చేసిందేమీ లేదని, కానీ బీఆర్ఎస్ పదేండ్ల పాలనలోనే రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దిందన్నారు.

**ఎట్లున్న ధర్మపురి.. ఎట్ల మారింది..**

దక్షిణ కాశీగా పేరుగాంచిన ధర్మపురి క్షేత్రం ఒకప్పుడు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేదని, పదేళ్ల కిందటి వరకు ఎట్లుండెనో అందరికీ తెలుసునన్నారు. ఇప్పుడెట్ల మారిందో.. ఎంతలా అభివృద్ధి చెందిందో పోల్చిచూడాలని సూచించారు. ధర్మపురి పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, అది బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. ధర్మపురి మరింత అభివృద్ధి కోసం మరోసారి ఆశీర్వదించాలని కోరారు. పట్టణ నడి బొడ్డున మురికి కూపంలా ఉన్న చింతామణి చెరువును రూ.1.35కోట్లతో సుందరీకరించామన్నారు. తమ్మళ్లకుంట కూడా రూ.65లక్షలతో ఆధునీకరించినట్లు వివరించారు. గోదావరిలో మురుగునీరు కలువకుండా రూ.6.50కోట్లతో మహాడ్రైనేజీ నిర్మించినట్లు చెప్పారు. పట్టణంలో రూ.10కోట్లతో 50పడకల మాతాశిశు సంరక్షణ కేంద్రం నిర్మించామన్నారు. ధర్మపురి పట్టణంలో 30 పడకల సీహెచ్‌సీని 50 పడకలుగా మార్చి వైద్యవిధాన పరిషత్ పరిధిలోకి తెచ్చామన్నారు. ధర్మపురిని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసేందుకు రూ.100 కోట్లు మంజూరయ్యాయని, సీఎం కేసీఆర్ ధర్మపురిలో పర్యటించిన సందర్భంలో మరో రూ.10కోట్లు మంజూరు చేశారని, ఆ నిధులతో అభివృద్ధి పనులు నడుస్తున్నాయన్నారు. రూ.6కోట్లతో ధర్మపురి వద్ద జాతీయ రహదారిని నాలుగులైన్ల రహదారిగా సెంట్రల్ లైటింగ్‌తో విస్తరించుకున్నామన్నారు. నాలుగైదేండ్ల కింద ధర్మపురికి వచ్చిన భక్తులు ఇప్పుడొస్తే ఆశ్చర్యానికి లోనవుతున్నారని వివరించారు. ధర్మపురిని మరింత అభివృద్ధి పరుచుకోవాలంటే తనను మరోసారి గెలిపించాలని కోరారు. ఇక్కడ డీసీఎమ్మెస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, జడ్పీటీసీ అరుణ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, ఏఎంసీ వైస్ చైర్మన్ సునీల్‌కుమార్, కౌన్సిలర్లు అయ్యోరి వేణు, బండారి అశోక్, పురాణపు కిరణ్మయి-సాంభమూర్తి, వొడ్నాల ఉమాలక్ష్మి-మల్లేశం, సయ్యద్ యూనుస్, అనంతుల విజయలక్ష్మి-లక్షణ్, తరాల కార్తీక్, కోఆప్షన్ సభ్యులు అలీమ్, వసంత్, ఉజ్మాతబుస్సం-షబ్బీర్, మ్యాన పద్మ, నాయకులు సంగి శేఖర్, ఇనుగంటి వెంకటేశ్వరరావ్, అక్కనపల్లి సురేందర్, వేముల నరేశ్, స్తంబంకాడి మహేశ్, గడ్డం బాలరాజు ఉన్నారు.



కోరుట్ల బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

# నేను మీ బిడ్డను


↑ కోరుట్ల బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

- ఇక్కడే పుట్టా.. ఇక్కడే పెరిగా
- ఒకసారి ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా
- ప్రతిపక్ష నాయకులు విజ్ఞతను మరిచి ప్రవర్తిస్తున్నరు
- కోరుట్ల అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల, నవంబర్ 28: '' నేను మీ బిడ్డను. ఇక్కడే పుట్టా. ఇక్కడే పెరిగా. ఒకసారి అవకాశం ఇవ్వండి. ఆశీర్వదించండి. అభివృద్ధి, సంక్షేమాన్ని కాంక్షించి మంచి పనులు చేసిన వారికి పట్టంగట్టండి. నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుతా' అని కోరుట్ల అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు అహంకారపూరితంగా మాట్లాడుతున్నారని, చిన్నా పెద్ద తేడా లేకుండా సీఎం కేసీఆర్‌పై దూషణలకు దిగుతున్నారని పేర్కొన్నారు. సంస్కారహీనంగా మాట్లాడుతున్న ప్రతిపక్ష నాయకులకు ప్రజలే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఎన్నికల వేళ మాత్రమే కనిపించే నాయకులు, ఆ పార్టీ సిద్ధాంతాలు వారి గుణగుణాలు తెలుసుకోవాల్సిన అవసరం ప్రజలకు ఉందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన పదేళ్లలో చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తించాలన్నారు. కోరుట్లలో గతంలో తీవ్ర నీటి ఎద్దడి ఉండేదని, ఇప్పుడు ఇంటింటికీ నల్లా కనెక్షన్లు ఇచ్చి సమస్యను పరిష్కారించామన్నారు. అర్హులైన పేదలకు అసరా ఫించన్లు అందించామన్నారు. బీడీ కార్మికులకు పీఎఫ్ కటాఫ్ తేదీతో సంబంధం లేకుండా పింఛన్లు అందిస్తామన్నారు. గూడు లేని నిరుపేదలకు పట్టణ శివారు జంబి గద్దె సమీపంలో ప్రభుత్వ స్థలంలో 1000 ఇండ్లకు పట్టాలు అందిస్తామన్నారు. గృహలక్ష్మీ పథకం ద్వారా ఇల్లు కట్టుకునేందుకు రూ.3 లక్షల ఆర్థిక సాయం అందించే బాధ్యత తీసుకుంటానని భరోసా కల్పించారు. రూ.400కే సిలిండర్ అందిస్తామని, తెల్ల రేషన్ కార్డులందరికీ సన్న బియ్యం సరఫరా చేస్తామన్నారు. ఇటీవల కొందరు ఎన్నడూ లేనివిధంగా రాజకీయాలను కలుషితం చేస్తూ కుల, మతాల మధ్య చిచ్చు పెట్టి సామరస్య వాతావరణాన్ని చెడగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఓట్ల కోసం మరీ ఇంత దిగజారుతారా..? అని ప్రశ్నించిన ఆయన, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పుట్టిన బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి నారాయణ రెడ్డి, కాశిరెడ్డి మోహన్‌రెడ్డి, గుండోజి శ్రీనివాస్, సాయిని రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్



దమ్మన్నపేటలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

మేడిపల్లి, నవంబర్ 28 : కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రాభివృద్ధి జరుగుతున్నదని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంతోపాటు వల్లంపల్లి, కల్వకోట, దమ్మన్నపేట, భీమారం మండలం మన్నెగూడెం గ్రామాల్లోని బీఆర్ఎస్ కార్యకర్తలను మంగళవారం జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల సరళిని అడిగి తెలుసుకొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణ ఏ విధంగా ఉందో, తెలంగాణ వచ్చినంక ఏ విధంగా అభివృద్ధి చెందిందో ప్రజలకు వివరించాలని తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేయాలన్నారు. చల్మెడ లక్ష్మీనరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, సర్పంచులు కాచర్ల సురేశ్, వెల్మ సమత, నవీన్‌రెడ్డి, ఆదె హన్మక్క, లక్ష్మీరాజం, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చెన్నమనేని రవీందర్‌రావు, ఎంపీటీసీ అంకం వినోద, విజయసాగర్, మకిలి దాస్, నాయిని మమత, రవి గౌడ్, ఆదె రాజన్న, మాజీ సర్పంచ్ గౌరి భూమయ్య, డైరెక్టర్ కొండ కిషన్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు వెంకటేశ్ పాల్గొన్నారు.

**ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా చూడాలి**

కథలాపూర్, నవంబర్ 28: ఓటర్లందరూ ఓటు వేసేలా బీఆర్ఎస్ కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ సూచించారు. బొమ్మెన గ్రామంలో మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమతో కలిసి కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ వొద్దినేని హరిచరణ్‌రావు, సర్పంచ్ పిడుగు లావణ్య, తిరుపతిరెడ్డి, నాయకులు మహిపాల్‌రెడ్డి, అక్కెల మారుతి, రొక్కం హరీశ్‌రెడ్డి, గట్ల గంగాధర్, నాగరాజు ఉన్నారు. భూషణరావుపేట, ఊటపల్లి, కథలాపూర్ గ్రామాల్లో జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ప్రచారం చేశారు. మేడిపల్లి, భీమారం మండలాలో ఎంపీపీ దోనకంటి ఉమాదేవి, రాజరత్నాకర్‌రావు, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు మిట్టపెల్లి భూమారెడ్డి ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు వర్ధినేని నాగేశ్వర్ రావు, కల్లెడ శంకర్, మామిడిపెల్లి రవి, సబ్బని గంగు, గజ్జెల స్వామి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

CHANGE OF NAME

★I, TAREEQHA NAYEEM, W/o. Mohammad Akeel, R/o. B2-8-18/14/1/A, Amar Nagar, Peddapalli, TS. Changed My Name as TARIKHA NAYEEM, W/o. Mohammad Akeel.
NT-313030

★I, MOHAMMED AKEEL, S/o. Mohammed Sarwar, R/o. 2-8-18/14/1/A, Amar Nagar, Peddapalli, TS. Changed My Name as MOHAMMAD AKEEL, S/o. Mohammed Sarwar.
NT-313030

★I, MAZHER ALI, R/o. 7-3-31, Flat No. 204, Kashmeergadda, Karimnagar, TS. Changed My Name as MOHAMMED MAZHAR ALI, S/o. Shaik Ali Ahmed.
NT-313030

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194